క్లుప్తంగా

నూతన దంపతులకు ఆశీర్వాదం



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న దద్దాల నారాయణయాదవ్

వెలిగండ్ల: మండలంలోని నర్సమాంబాపురం గ్రామానికి చెందిన వధూవరులు మెరిన్‌జోసఫ్, రజితలను కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ సోమవారం వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకల నారాయణరెడ్డి, ఉండేల చిన వెంకటరెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు, మార్తాల సత్యనారాయణ, గోపిరెడ్డి శ్రీను, ఆదిరెడ్డి పెద్ద నరసయ్య, మరియదాసు, యేసు, టి.నాని, గంజి రవీంద్ర, సైకం ఏడుకొండలురెడ్డి, ఆదినారాయణరెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

భైరవకోనలో వైఎస్సార్ సీపీ నేతల పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నేతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం భైరవకోనలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పారిశ్రామికవేత్త, రెడ్డి సంక్షేమసంఘం నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతీరెడ్డి ఆధ్వర్యంలో త్రిముఖ దుర్గాదేవి, కాలభైరవ, నగరేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఆర్డీఓగా కేశవర్ధన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



కేశవ వర్ధన్‌రెడ్డి

కనిగిరి రూరల్: కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారిగా కేశవర్ధన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఆర్డీఓగా పని చేసిన పాలపర్తి జాన్ ఇర్విన్ కడప రెవిన్యూ డివిజన్‌కు బదిలీ అయ్యారు. నూతన ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డిని, బదిలీపై వెళ్తున్న ఆర్డీన్ జాన్ ఇర్విన్, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

కనిగిరి అటవీ శాఖాధికారిగా ఉమామహేశ్వరరెడ్డి



తుమ్మల ఉమామహేశ్వరరెడ్డి

కనిగిరి రూరల్: కనిగిరి అటవీ శాఖాధికారిగా తుమ్మల ఉమా మహేశ్వరరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి బదిలీపై కనిగిరికి వచ్చారు. ఇప్పటి వరకు కనిగిరి ఫారెస్ట్ అధికారిగా పనిచేసిన కె.రామిరెడ్డి బదిలీపై కావలికి వెళ్లారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి టి.ఉమామహేశ్వరరెడ్డి అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష చేశారు.

ఎంపీడీఓగా సుజాత బాధ్యతల స్వీకరణ



ఎంపీడీఓ సుజాతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

పొన్నలూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.సుజాత సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న బి.కల్పన ఇటీవల బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో కొత్తపట్నం మండలంలో పనిచేస్తున్న సుజాతను పొన్నలూరు ఎంపీడీఓగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని శాఖల అధికారులను కలుపుకుపోయి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుజాతను సిబ్బంది, కార్యదర్శులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



మాట్లాడుతున్న ఏడీఏ ఏవీ రమణ

వెలిగండ్ల: సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని ఏడీఏ ఏఈ రమణ అన్నారు. స్థానిక రైతు సేవాకేంద్రంలో సోమవారం సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార హక్కుచట్టం విధి విధానాలపై వివరించారు. తహసీల్దార్ సువర్ణ, ఏఓ ఎస్ రంగకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవనం



కొండపిలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ మురళి



అయ్యలూరివారిపల్లెలో పౌష్టికాహార ఆవశ్యకత వివరిస్తున్న సూపర్‌వైజర్ కృపావరం



టంగుటూరులో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న సీడీపీఓ మల్లేశ్వరి

కొండపి (సింగరాయకొండ): పోషకాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని తహసీల్దార్ పి.మురళి అన్నారు. స్థానిక స్త్రీ సంక్షేమ శాఖ భవనంలో ఐసీడీఎస్ సీడీపీఓ మాధవీలత, విక్టోరియా రాణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవన్నారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. ఎంఈఓ కె. సురేఖ మాట్లాడుతూ పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ పలువురిని ఆకర్షించాయి.

టంగుటూరు: పౌష్టికాహారంతో తల్లి, బిడ్డకు ఆరోగ్యమని సీడీపీఓ మల్లేశ్వరి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మల్లేశ్వరి మాట్లాడుతూ లబ్ధిదారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆకుకూరలు, గుడ్లు, పాలు తీసుకోవడం వల్ల గర్భిణులకు పుట్టే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. సీహెచ్‌ఓ మాతయ్య, సూపర్‌వైజర్లు సైదాబి, జ్యోతి, భారతి, సత్యవతి, విజయ, రజియా, కుసుమ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం విధిగా తీసుకోవాలి

సీఎస్‌పురం(పామూరు): పౌష్టికాహార ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు అవగాహన కలిగి విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం అన్నారు. మండలంలోని అయ్యలూరివారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కృపావరం మాట్లాడుతూ అధిక పౌష్టికాహారం ఉన్న ముడిధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు తినాలని సూచించారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కేంద్ర నిర్వహణ, పౌష్టికాహార పంపిణీలో సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం పౌష్టికాహారం పంపిణీచేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మర్రిపూడి విద్యార్థులు



భవ్యశ్రీ



నీ లక్ష్మీ అనన్య

మర్రిపూడి: స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 ఒంగోలులోని డీఆర్‌ఆర్‌ఎం హైస్కూల్లో సోమవారం జరిగిన జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో మర్రిపూడి మండల విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ ఈవీ రంగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూచిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 తరగతి చదువుతున్న కూచిపూడి గ్రామానికి చెందిన విద్యార్థినీ సీహెచ్ భవ్యశ్రీ జిల్లా స్థాయి డిబెట్ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచింది. అలాగే మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వతరగతి చదువుతున్న గంగపాలెం గ్రామానికి చెందిన విద్యార్థినీ ఎల్లాల లక్ష్మీ అనన్యలు జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. మర్రిపూడి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఒకేసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో

ఆంజనేయులరెడ్డికి మాజీ మంత్రి సురేష్ నివాళులు



ఆంజనేయులురెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి తమ్ముడు దుద్దుగుంట ఆంజనేయులురెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ సోమవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆంజనేయులురెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కర్నా మస్తాన్‌రెడ్డి, అనుమోలు ప్రసాద్, కాటా మాధవ, మన్నెం రవణయ్య, దావులూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



పంపిణీ చేస్తున్న దాత మహీధర్‌నాయుడు

కనిగిరి రూరల్: మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు దాత అలగిరి మహీధర్‌నాయుడు రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, స్కేళ్లు, పెన్సిల్‌తో కూడిన కిట్‌ను సోమవారం అందచేశారు. సుమారు రూ.30 వేల విలువైన కిట్లను విద్యార్థులకు అందచేసిన దాత మహీధర్ నాయుడిని పాఠశాల హెచ్‌ఎం కె.విజయ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న రవీంద్ర ప్రసాద్ శర్మను పాఠశాల ఉపాధ్యాయ, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

క్షతగాత్రులకు దద్దాల పరామర్శ





రెడ్డిగారిపల్లెలో క్షతగాత్రుడు నారాయణరెడ్డి, రసూల్‌ను పరామర్శిస్తున్న దద్దాల

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మన్నేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని రెడ్డిగారిపల్లెకు చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సోమవారం వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మొదట వినుకొండ నాయబ్‌రసూల్‌ను వారికి ఇంటికివెళ్లి పరామర్శించి ప్రమాదం జరిగినతీరు, ఆరోగ్యంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మామిళ్లపల్లి నారాయణరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, అంబాల శేఖర్‌రెడ్డి, అంబాల చిన వెంకటరెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు, కాకు నాగేశ్వరరావు, సుధాకర్, కడప శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, కె..సుబ్బారావు, ఆలా పెదవెంకటరావు, నారా రవి, స్వర్ణ ఏడుకొండలు, ఆదినారాయణరెడ్డి, వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు



మాట్లాడుతున్న జీపీ రామారావు

కనిగిరి రూరల్: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి జీపీ రామారావు అన్నారు. స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీ రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు చర్యలపై తీవ్రంగా మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 1,2,3 తేదిల్లో కలెక్టరేట్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఒకటిన విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో, 2న కార్మిక సంఘాలతో, 3న రైతు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ పవన్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా సుబ్బారావు, ఏఐటీయూసీ నాయకులు ఎస్కే ఖాశింవలి, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కోటేశ్వరరావు, రమణయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇబ్రాజ్, జి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందచేత



వీల్‌చైర్‌ను అందచేస్తున్న ఎంఈఓలు, ఐఆర్టీలు

కనిగిరి రూరల్: దివ్యాంగురాలికి భవిత కేంద్ర ఉద్యోగ, సిబ్బంది తమ సొంత నిధులతో ట్రైసైకిల్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు యువీ నారాయణరెడ్డి, డీవీ సుబ్బారావు మాట్లాడుతూ పేద దివ్యాంగులకు భరోసా కల్పించిన భవితా కేంద్రం ఉద్యోగ, సిబ్బందిని అభినందించారు. అనంతరం జరిగిన ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని ఎంఈఓలు ప్రారంభించారు. డాక్టర్ జి.పుల్లయ్య, ఐఆర్టీలు ఎం సైమన్, కె.గోపాలకృష్ణయ్య, ఎస్కే హబీబా తదితరులు పాల్గొన్నారు.

రుణ రికవరీ లక్ష్యాలు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఏపీఎం విద్యాసాగర్

పామూరు: పొదుపు గ్రూపుల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించేలా గ్రామ సమైఖ్య సంఘాల అధ్యక్షులు, వీఓఏలు పనిచేయాలని ఏపీఎం విద్యాసాగర్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం సాయంత్రం గ్రామ సమైఖ్య సంఘాల సమావేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ప్రభుత్వం పొదుపు మహిళలకు వర్తింపచేసే పథకాలతో పాటు ఇతరులకు ప్రభుత్వం అందజేసే పథకాలపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షులంతా అవగాహన కలిగి ఉండాలన్నారు. స్త్రీనిధి, ఉన్నతి రుణా రికవరీ మందకొడిగా ఉందన్నారు. సామాజిక పెట్టుబడి నిధి ఆదాయం అట్టడుగుకు పడిపోయిందన్నారు. సమావేశంలో సీసీలు సరళ, జిలానీ, ఏ.సుల్తాన్, కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాలగురవయ్య మృతి పార్టీకి తీరని లోటు



బాలగురవయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ నాయకుడు బత్తుల బాలగురవయ్య (50) మృతి పార్టీకి తీరని లోటని మండల మైనారిటీసెల్ నాయకులు, కోఆప్షన్ పఠాన్ మహబు అన్నారు. మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, 3వ వార్డు సభ్యులు బత్తుల బాలగురవయ్య (50) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండగా సోమవారం మృతిచెందాడు. ఈసందర్భంగా అయన భౌతికకాయం వద్ద కోఆప్షన్ మహబూ, పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాసులు, సర్పంచ్ వెంగళరావు, బత్తుల రామకృష్ణ, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, బాల నాగయ్య, వెంకట రామయ్య, జైపాల్, నారాయణ, చిన్నయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

150 మందికి నేత్ర పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 150 మంది బాల బాలికలకు కంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ కేంద్రం సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా నేత్ర పరీక్షలు వైద్యులు బి.సృజనకుమారి మాట్లాడుతూ ప్రతి ఏడాది దృష్టి లోపమున్న విద్యార్థులకు కంటి పరీక్షలు,శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. దృష్టి లోపం ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామన్నారు. అవసరమైన విద్యార్థులు పరీక్షలు నిర్వహిచి శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తామన్నారు. హెచ్‌ఎం బి.సుబ్బారావు. పోలయ్య, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మర్లపాడు విద్యార్థులు

టంగుటూరు: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మర్లపాడు జిల్లా పరిషత్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల పీడీ కౌసల్య తెలిపారు. ఒంగోలు ఏబీఎం డిగ్రీ కళాశాలలో జరిగిన పోటీల్లో వీరు ఎంపికయ్యారన్నారు. బాలుర విభాగంలో ఏ. అక్షయకుమార్, కె.యాదగిరి లక్ష్మి, నరసింహ, ఏ ప్రణ్య, ఆర్ విక్రాంత్, బాలికల విభాగంలో ఎస్ సాధ్య ఎంపికయ్యారు. వీరు ఈ నెల 2 నుంచి వెస్ట్ గోదావరిలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విద్యుత్ శాఖలో కొనసాగుతున్న నిరసన



విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన

కనిగిరి రూరల్: విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మూడవ రోజు స్థానిక ఈఈ కార్యాలయం వద్ద ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ఎస్ఎస్ అనీల్‌కుమార్, సీహెచ్ హరికృష్ణ మాట్లాడుతూ గత ఏడాదిలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు నేటికి ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు, పెన్షన్లు మంజూరు చేయలేదన్నారు. స్పెషల్ డిసేబుల్టీ లీవు మంజూరు చేయకుండా వారి కుటుంబాలు అప్పుల పాలయ్యేలా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా, జోనల్ మేనేజ్‌మెంట్ చేసిన చేసిన తప్పిదాలపై విచారించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ యూనియన్ నాయకులు జి.రమేష్, ఎస్ గోపి, మల్లయ్య పాల్గొన్నారు.

అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలి



రైతులకు సూచనలిస్తున్న వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్

కొండపి(సింగరాయకొండ): బోర్డు అనుమతించిన పరిధిలో పొగాకు పంటను సాగు చేయాలని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో ఆయన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో జువ్విగుంట అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం ధర్మవరం, కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం, రామాయపాలెం, దాదానాయుడుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1282 బేళ్లను వేలానికి తీసుకురాగా 905 బేళ్లను కొనుగోలు చేసి వివిధ కారణాలతో 377 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.358, కనిష్ఠ ధర రూ.140, సరాసరి రూ.229.59 పలికింది. వేలంలో 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.


ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయండి



సచివాలయం వద్ద శుభ్రం చేస్తున్న విద్యార్థులు

కందుకూరు రూరల్: మండలంలోని ఓగూరు వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థులు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఓగూరు గ్రామంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఎస్ఎస్ విజయపద్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు వ్యక్తిగతంగా తగ్గించుకోవాలని చెప్పారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకోవాలంటే ఇంటి నుంచి ఒక సంచి తీసుకెళ్లి తెచ్చుకోవాలని చెప్పారు. మీరు సంచులు వాడకపోవడం వల్ల ప్లాస్టిక్ సంచులు, కవర్లు మీ ఇళ్లకు మీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. వ్యాపారం కోసం వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తుంటారని, వాటిని కొనుగోలు చేయకుండా, ఆ కవర్లలో వస్తువులు తీసుకోకుండా ఉంటే మార్కెట్‌లోకి అవి రావని చెప్పారు. ప్రజలు ప్లాస్టిక్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సచివాలయం, రైతు సేవా కేంద్రాల వద్ద పడేసి ఉన్న ప్లాస్టిక్ వస్తువులు చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను విద్యార్థులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.యోహాన్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు అక్రమ అమ్మకాలు చేయరాదు



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి

టంగుటూరు: పొగాకు అక్రమంగా విక్రయిస్తే రైతుల బ్యార్నీ, వ్యాపారి లైసెన్సు రద్దు చేస్తామని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. అక్రమ కొనుగోళ్లు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలో సోమవారం మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు, కారుమంచి గ్రామాలకు చెందిన రైతులు1386 బేళ్లను వేలానికి తీసుకురాగా 940 బేళ్లను కొనుగోలు చేసి 219 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.358, కనిష్ఠ ధర రూ.160, సరాసరి రూ.275 పలికింది. వేలంలో 45 మంది కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

టిడ్కో లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

కందుకూరు: టిడ్కో ఇళ్ల స్వాధీనం చేసుకుంటున్న బ్యాంకర్ల నుంచి సంబంధిత లబ్ధిదారులని ఆదుకోవాలని సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ అవుతాయనే భ్రమలో ఉండి నిండా మునిగిన టిడ్కో గృహాల లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పేదల భ్రమ, ఆశను అవకాశంలా మలచుకుని ఓట్లు దండుకున్న ప్రభుత్వాలు, చంద్రబాబు మానస పుత్రికలైన టిడ్కో ఇల్లు నేడు జప్తునకు గురవుతున్న పరిస్థితికి వచ్చాయన్నారు. నెల్లూరు జిల్లా కందుకూరులో పేదల కలల సౌదాలుగా పేరుగాంచిన ఆ ఇళ్లు ఇప్పుడు బ్యాంకర్ల గుప్పెట్లోకి వెళ్తున్నాయన్నారు.